# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 26-02-2016**

మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తొమ్మిది రంగాల్లో మహిళలకు ప్రత్యేక అవార్డులు ఇవ్వాలని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. క్రీడలు, వృత్తిపరమైన సేవలు (మెడిసిన్, లా తదితరాలు), కళలు – సంస్కృతి, సాహిత్యం, జర్నలిజం, వ్యవసాయం, సామాజిక సేవ, పరిశ్రమలు, స్వయం సహాయక బృందాలు విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలకు అవార్డులు ఇవ్వాలని చెప్పారు. అవార్డుల ఎంపికకు సిఎం కమిటీని ప్రకటించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధ్యక్షత వహించే కమిటీకి, ప్రముఖ జర్నలిస్టు పొత్తూరి వెంకటేశ్వర రావు ఉపాధ్యక్షుడిగా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ కన్వీనర్ గా, మహిళా సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేంద్ర కార్యదర్శిగా వ్యవహరిస్తారు. ప్రభుత్వ సలహాదారుడు కె.వి. రమణాచారి, తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్మన్ రసమయి బాలకిషన్, ముఖ్యమంత్రి ఓఎస్డి దేశపతి శ్రీనివాస్, కరీంనగర్ జెడ్ పి చైర్ పర్సన్ టి. ఉమ, ప్రొఫెసర్ రేవతి సభ్యులుగా ఉంటారు. మార్చి 8న లలిత కళాతోరణంలో జరిగే కార్యక్రమంలో అవార్డులు అందచేస్తారు. అవార్డు ద్వారా లక్ష రూపాయల నగదు, జ్ఞాపిక అందిస్తారు.

**సిపిఆర్ఓ టు సిఎం**